క్లుప్తంగా

అగ్నివీర్‌కు విద్యార్థి ఎంపిక



ఖానాపురం: మండలంలోని అశోక్‌నగర్ గిరిజన సైనిక్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి నావికాదళ అగ్నివీర్‌కు ఎంపికైనట్లు డైరెక్టర్ ఎడ్ల శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఎంపికైన చెన్నూరు ఆదర్శ్‌ను ఆదివారం అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సైనిక డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఆదర్శ్ ఫిబ్రవరిలో అగ్నివీర్ మొదటి దఫాలో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి రెండవ ఫేజ్‌కుఎంపికై నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో నిర్వహించిన రెండవ దఫా పరీక్షల్లో కూడా ఉత్తీర్ణత సాధించి నట్లు తెలిపారు. దీంతో నావికాదళ అగ్నివీర్‌కు ఎంపికై నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజాగర్జనకు తరలిన సీపీఐ నాయకులు



నెక్కొండ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తలపెట్టిన సీపీఐ ప్రజాగర్జన మహాసభకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు కనుగుల దేవపాల, మైదం యాకయ్య, ముడుసు లక్ష్మీనర్సింహస్వామి, నీరటి రజిత, ఎండీ ఫయాజ్, మీరాబాయి, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ

చెన్నారావుపేట : మండలంలోని జల్లి గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సముద్రాల భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా గాదె కర్ణాకర్, ఉపాధ్యక్షుడిగా నూనె వాసుదేవ్, కోశాధికారులుగా నూనె సాంబయ్య, పిల్లల వీరన్న, సలహా దారులుగా నూనె స్వామి, నాగరాజు, కస్తూరి వెంకటేశ్వర్లు, నూనె పెద్దభాస్కర్, సముద్రాల సుధాకర్, శ్రీనివాస్, మర్రి సురేష్, కస్తూరి వీరన్న, రొట్టె జంపయ్య, తుమ్మేటి సుధాకర్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

మేరు సంఘం కమిటీ



చెన్నారావుపేట : మండల మేరు సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, గట్ల కృష్ణ, శ్రీనివాస్ తెలిపారు. మండల అధ్యక్షుడిగా గట్ల రాంబాబు, ఉపాధ్యక్షులుగా పెండ్యాల సాంబయ్య, గట్ల కోటేశ్వర్, పెండ్యాల భాస్కర్, మాడిశెట్టి వెంకటేశ్వర్లు, తాడూరి సాంబరాజు, ప్రధాన కార్యదర్శిగా కొత్తకొండ రమేష్, కార్యదర్శులుగా పెండ్యాల వెంకటేశ్వర్లు, మాడిశెట్టి రవి, గట్ల కిరణ్, గట్ల కుమార్, పెండ్యాల వెంకటేశ్వర్లు, నిర్వాహక కార్యదర్శులు పెండ్యాల శ్రావణ్, గట్ల అనూక్, పెండ్యాల రాంబాబు, తాడూరి రాకేష్, గట్ల పృథ్వీరాజ్, కోశాధికారిగా గట్ల రవీందర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

నేటి ప్రారంభోత్సవాలు వాయిదా

శాయంపేట : నేడు (సోమవారం) మండలంలోని జోగంపల్లి, కొప్పుల గ్రామాల నడుమ నిర్మించిన బ్రిడ్జి, కొప్పులలో ఎస్సీ కమ్యూనిటీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమాలు వాయిదా వేసినట్లు ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ గుండెపోటుతో మరణించిన క్రమంలో సంతాపం ప్రకటిస్తూ మండలంలో ఎమ్మెల్యే పర్యటనను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్టు పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. త్వరలోనే ప్రారంభోత్సవాలు చేపట్టనున్నట్టు వివరించారు.

నివాళి

ఐనవోలు : మండలంలోని రాంనగర్ గ్రామానికి చెందిన ఉల్లెంగుల సంపత్ అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించి మృతి చెందగా ఆయన మృతదేహానికి డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని రవీందర్‌రావు, మధుమతి పరామర్శించారు.

గ్రామాలే ఉద్యమ కేంద్రాలుగా మారాలి



కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

దుగ్గొండి: ఎస్సీ వర్గీకరణకు ప్రతి గ్రామం ఉద్యమ కేంద్రంగా మారాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని 1994లో ఏర్పాటు చేసిన నాటి నుంచి మంద క్రిష్ణ మాదిగ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామన్నారు.

గ్రామ కమిటీ ఎన్నిక..

మండల కేంద్రం నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా పర్లపెల్లి వంశీక్రిష్ణమాదిగ, అధికార ప్రతినిధిగా కన్నం అఖిల్, ఉపాధ్యక్షులుగా ఎడ్ల చరణ్, ప్రధాన కార్యదర్శి బొటికె జయంత్ ఎన్నిక కాగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల కన్వీనర్‌గా పర్లపెల్లి దీపక్‌మాదిగ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మంద రాజు, ప్రణయ్‌దీప్, పర్లపెల్లి బాబు, రవి, కట్టయ్య, రాకేష్,చరణ్, చేరాలు, మహేందర్, బాలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన దివ్యాంగులు



ఎమ్మెల్యే పెద్దికి మొక్కను అందజేస్తున్న దివ్యాంగులు

నర్సంపేట: దివ్యాంగులకు సీఎం కేసీఆర్ పెంచడంపై సంతోషం వ్యక్తం చేస్తూ దివ్యాంగుల సంక్షేమ సంఘం బాధ్యులు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులకు రూ.వెయ్యి పెంచి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో దివ్యాంగుల సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్, నూకల కృష్ణమూర్తి, రుద్రారపు రజిత, ఊర్మిళ, ప్రభాకర్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి : ప్రధాని మోదీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల అభివృద్ధి కార్యక్రమాలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా బీజేపీ నిర్వహిస్తున్న మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఈనెల 13న పాలకుర్తి నియోజకవర్గ స్థాయి సీనియర్ బీజేపీ నాయకులు, కార్యకర్తల సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమ్మేళనంలో హన్మకొండ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. బీజేపీ, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, రాయపర్తి మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె అనిల్, కార్యదర్శి రాపాక ప్రశాంత్, నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్, నాయకులు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



వర్ధన్నపేట : కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు,ప్రజాప్రతినిధులు



చెన్నారావుపేట : క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు, దివ్యాంగులు

వర్ధన్నపేట: సీఎం కేసీఆర్ దివ్యాంగులకు రూ.4116కు పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే అరూరి రమేష్ చిత్రపటాలకు దివ్యాంగుల క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ చైర్‌పర్సన్ ఆంగోతు అరుణ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించి సీఎం కేసీఆర్ ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదేనన్నారు. కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కమ్మగోని స్వామిరాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, నాయకులు మాడిశెట్టి లక్ష్మణ్, దివ్యాంగుల నాయకుడు తిరుపతి సురేష్, ఎండీ మదార్‌పాషా, సిలువేరు కుమారస్వామి, భిక్షపతి, సుధాకర్, రవీందర్, రామకృష్ణ, కాంతం, సంపత్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట: మండలంలోని చెరువుకొమ్ము తండాకు చెందిన దివ్యాంగులు ఆదివారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు బద్దునాయక్, లచ్చిరాం, రవి, సాగర్, మురళి, దివ్యాంగులు సదర్, వినోద్, జ్యోతిలు ఉన్నారు.

ముదిరాజ్ సంఘం ఎన్నికల్లో రాంబాబు ఘన విజయం



నల్లబెల్లి : నల్లబెల్లి ముదిరాజ్ సంఘం ఎన్నిల్లో పాండవుల రాంబాబు ఘన విజయం సాధించినట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన రావుల రవి తెలిపారు. పెద్దమ్మతల్లి దేవాలయం ఆవరణలో ముదిరాజ్ సంఘం అధ్యక్ష ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో పాండవుల రాంబాబు, తాడెం చంద్రమోహన్‌లు పోటీపడగా చంద్రమోహన్‌పై 109 ఓట్ల మెజారిటీతో రాంబాబు ఘనవిజయం సాధించాడు. ఉపాధ్యక్షుడిగా పిట్టల ప్రవీణ్, కార్యదర్శిగా జక్కుల కుమార్, కోశాధికారిగా గుండాల కుమారస్వామితో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ నల్లబెల్లి ముదిరాజ్ సంఘం ఎన్నికల్లో పదేళ్లుగా తనను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. తన ఎన్నికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

నేటి 2కే రన్‌ను విజయవంతం చేయాలి

ఆత్మకూరు : దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం తలపెట్టిన నియోజకవర్గ స్థాయి 2కే రన్‌ను విజయవంతం చేయాలని ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, సీఐ పుల్యాల కిషన్ ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో కోరారు. స్థానిక ఏసీపీ కార్యాలయం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు రన్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రన్‌లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహా పలువురు ప్రముఖులు పాల్గొంటారని వివరించారు.

బాధిత కుటుంబాలకు ఎంపీ పరామర్శ



యశోద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ



బాబురెడ్డి సతీమణిని పరామర్శిస్తున్న స్వర్ణ

వర్ధన్నపేట: మండలంలోని ల్యాబర్తిలో ఇటీవల పిన్నింటి కౌసల్య, తక్కళ్లపెల్లి యశోద, పోలెపాక దిలీప్‌లు అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం అందుకున్న వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ ఆదివారం ఆయా కుటుంబాలను పరామర్శించి సానుభూతిని ప్రకటించి వారి చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఎంపీ వెంట సర్పంచ్ పస్తం రాజు, నర్సింహరావు, జయరాజు, సోము, ప్రశాంత్, వెంకన్న,రాజు, రవి, ఎల్లయ్య, భాస్కర్, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణానికి చెందిన రేషన్‌డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు కో మాండ్ల బాబురెడ్డి, ఆయన తల్లి సుగుణమ్మ మృతి చెందారు. సమాచారం అందుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్‌రావు ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వారి వెంట వెంకటయ్య, ఎ లేందర్‌రెడ్డి, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, ఎల్లగౌడ్, రవీందర్‌రెడ్డి, ప్రభాకర్, బెజ్జం పాపారావు ఉన్నారు.

రాజ్యాంగ గ్రంథాన్ని పంపిణీ చేయండి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

వర్ధన్నపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా పంపిణీ చేయాలని ధర్మసమాజ్ పార్టీ వరంగల్ జిల్లా ప్రచార కమిటీ సభ్యుడు రొడ్డ మురళీకృష్ణ అన్నారు. గడప గడపకు ధర్మ సమాజ్ పార్టీ పరిచయ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు అందరూ కలిసి రావాలని కోరుతూ కరపత్రాన్ని ఆదివారం మండలంలోని కట్ర్యాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉన్నారని వీరందరి ఆధ్వర్యంలో రాజ్యస్థాపనకు గడప గడపకు ధర్మసమాజ్ పార్టీని పరిచయం చేయడం జరుగుతుందన్నారు. నాయకులు తుమ్మల ప్రశాంత్, కొండేటి భాస్కర్, ముత్యాల దీపక్, ఇరుకు సామ్యేల్, ఎలికట్టె రాజు, దుప్పెల్లి రమేష్, సాయి, జీవన్, శ్రీనివాస్, షణ్ముఖ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి

- కేంద్ర సహాయ మంత్రి బీఎల్.వర్మ



సమావేశంలో మాట్లాడుతున్న వర్మ

దామెర : డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కేంద్ర సహకార, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖల సహాయ మంత్రి బీఎల్.వర్మ తెలిపారు. మండల కేంద్రంలో పూర్వ బీజేపీ, సీనియర్ కార్యకర్తల సమ్మేళనం ఆదివారం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న పథకాలను గ్రామస్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ బలోపేతానికి సైనికుల్లా పని చేయాలని చెప్పారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేలా కృషి చేయాలని సూచించారు. కేంద్రం కేటాయిస్తున్న నిధులతోనే బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతూ కేంద్రాన్నే విమర్శించడం సరికాదన్నారు. సీనియర్ కార్యకర్తలను బలమైన పునాదిగా అభివర్ణించారు. పార్టీ అభివృద్ధిలో నాయకులు, కార్యకర్తల కృషి మరవలేనిదని కొనియాడారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చేలా యువ నాయకత్వం పని చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మురళీధర్ గౌడ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, కొండేటి శ్రీధర్, పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పెసరు విజయ్ చందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఒంటేరు జయపాల్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, గుజ్జ సత్యనారాయణ, డాక్టర్ సిరంగి సంతోశ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంతిలాల్, కొండి జితేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్‌రెడ్డి, ముత్యాల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం



క్రీడాకారులతో పుల్లా వినోద్‌కుమార్, తదితరులు

కమలాపూర్ : క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని అంబేడ్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్‌కుమార్ తెలిపారు. మండలానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు ఆ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆయన రూ.10 వేల విలువైన క్రీడా దుస్తులు అందజేసి మాట్లాడారు. చేయూత అందక గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులు వెనుకబడి పోతున్నారని తెలిపారు. వారిని ప్రోత్సహిస్తే అత్యున్నత స్థాయిలో రాణిస్తారని చెప్పారు. క్రీడాకారులు క్రీడారంగంలో ప్రతిభ చాటాలని సూచించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన మాట్ల కుమార్, పుల్ల రాజేష్, కొయ్యడ సునీల్ రూ.2 వేలు చొప్పున కేటాయించి క్రికెట్ క్రీడాకారులకు మూడు బ్యాట్లు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కొలుగూరి రాము, హఫీక్, మాట్ల మహేశ్వర్, క్రీడాకారులు శనిగరపు భానుప్రసాద్, జవహర్, నిశాంత్, రంజీత్, ప్రశాంత్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ పెంపుతో దివ్యాంగులకు భరోసా

ఆత్మకూరు : రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు పింఛన్ పెంచడంతో వారికి భరోసా లభించిందని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడు పెండెల భిక్షపతి తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ పింఛన్ పెంచడం ద్వారా దివ్యాంగుల కుటుంబాలకు భద్రత కల్పించారని చెప్పారు.

నేడు 'వాగ్దేవి'లో జాబ్‌మేళా

హన్మకొండ చౌరస్తా: మాజీ మంత్రి, దివంగత ప్రణయ్‌భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నయీంనగర్‌లోని వాగ్దేవి కళాశాలలో సోమవారం నిర్వహిస్తున్న జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ చైర్మన్, 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్ కోరారు. ఈమేరకు జాబ్‌మేళాకు సంబంధించిన కరపత్రాలను హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల సంఖ్యలో వివిధ కంపెనీలు పాల్గొంటున్నాయని వివరించారు. పబ్లిక్‌గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తక్కళ్లపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వాకర్స్ సంఘం బాధ్యులు పరకాల కుమారస్వామి, బొజ్జ చంద్రమౌళి, బూర గాంధీ తదితరులు పాల్గొన్నారు.

తుది దశ పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుడు

న్యూశాయంపేట : విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచేందుకు రాష్ట్ర ఇన్నోవేషన్ ఇంక్విలాబ్ ఫౌండేషన్, యూనిసెఫ్, తెలంగాణ విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ తుదిదశ రాష్ట్రస్థాయి పోటీలకు హనుమకొండ జిల్లా పరిధిలోని ములుగురోడ్డు పెద్దమ్మగడ్డ వద్ద గల హనుమకొండ (బీ–1) ఒకేషనల్ మైనారిటీ గురుకులం విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ డాక్టర్ జంగా సతీష్ ఆదివారం వివరాలు వెల్లడించారు. గురుకులానికి చెందిన సాయి ప్రజ్వల్, ఇర్ఫాన్ అక్మల్, అబ్దుల్ సమీ, యాజిలాని విద్యార్థుల బృందం ఆధ్వర్యంలో రూపొందించిన ఎలిఫెంట్ లెగ్స్ అంశం రాష్ట్రస్థాయి తుది పోటీలకు ఎంపికైందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల నుంచి వందల ఆలోచనలు రాగా తుది పోటీకి 70 మంది విద్యార్థులను ఎంపిక చేశారని వివరించారు. తుది పోటీలు హైదరాబాద్‌లో ఈనెల 22, 23వ తేదీల్లో జరుగుతాయని తెలిపారు. సైనికులు విపత్తుల్లో ఉన్నపుడు ఎలిఫెంట్ లెగ్స్ ద్వారా వారి సమాచారం తోటి బృందానికి, పైఅధికారులకు అందుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల బృందానికి మెంటార్లుగా ఉపాధ్యాయులు పి.మూర్తి, వనితలతో పాటు అధ్యాపకుడు కె.సందీప్ వ్యవహరిస్తారని తెలిపారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఎల్కతుర్తి : నాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు



శాయంపేటలో..



ఐనవోలులో..

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 1986–87లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అంతా ఒకచోట కలుసుకుని నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆత్మీయను చాటారు. అనంతరం నాటి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని నవోదయ హైస్కూల్‌లో 2001–02లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు హనుమకొండలోని ల్యాండ్ మార్క్ హోటల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులందరూ ఒకే వేదికగా కలుసుకోని తామ చదువుకున్న రోజుల నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన గురువులైన మామిడి రమేష్, సామల రామ్మూర్తి, బాసాని కోటి, చకిలం సూర్యప్రకాశ్, మార్త వేణులను శాలువా మెమోంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో కొండబత్తుల సతీశ్, ఈగ దేవేందర్, వెంకటరమణ, రాజేశ్ పాల్గొన్నారు.

ఐనవోలు : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ లో 1993–94 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. నాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. నాడు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు.

ఖమ్మం సభతో బీజేపీ సత్తా చాటుదాం



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి

గూడూరు: ఈనెల 15 న ఖమ్మం జిల్లాలో జరిగే సభతో తెలంగాణలో బీఆర్ఎస్‌ను ఎదిరించే సత్తా బీజేపీకే ఉందని కేసీఆర్‌కు కనువిప్పు కల్గించాలని పార్టీ రాష్ట్ర నాయకుడు ఎస్.శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మచ్చర్లలో ఆదివారం జరిగిన బీజేపీ మండల కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తెలంగాణను అభివృద్ధి చేస్తానని అధికారమెక్కిన సీఎం కేసీఆర్ ఏం చేసాడో ప్రజలకు చెప్పాలన్నారు. అదే విధంగా 9 ఏళ్ల బీజేపీ మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలేంటో ప్రజలకు తెలిసిపోయిందన్నారు. కేంద్ర నిధులను రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగించుకుంటున్న కేసీఆర్, ప్రజలను ఇంకా నమ్మించి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. ప్రధాని మోదీ సాధించిన విజయాలను ఖమ్మంలో జరిగే సభలో ప్రజలకు అర్థం అయ్యేలా బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వివరిస్తారని తెలిపారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోతీలాల్ నాయక్, మేరెడ్డి సురేందర్, మేరుగు మల్లయ్యగౌడ్, చెల్పూరు శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

తొర్రూరు రూరల్: రాష్ట్ర మంత్రి దయాకర్‌రావు సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని మాటేడు గ్రామంలో ఫత్తేపురం, పోలెపల్లి, మాటేడు గ్రామాల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉషాదయాకర్‌రావు మాట్లాడుతూ..'సంక్షేమ పాలనతో ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న బీఆర్ఎస్‌ను కాపాడుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రగతి పరవళ్లు తొక్కుతుందన్నారు. పార్టీలకతీతంగా మంత్రి సహకారంతో పేదలకు గృహాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సీతారాములు, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ వెంకట నారాయణగౌడ్, సర్పంచ్‌లు వల్లపు శోభ, యాకయ్య, ఎంపీటీసీలు .కవిత, అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పి.చంద్రశేఖర్ (A.C.O): 8074606274